# సివిల్స్... దారి తెలిస్తే.. గమ్యం దగ్గరే!!

సివిల్స్ ప్రిలిమ్స్... లక్షలమంది రాసే ఈ పరీక్షకు మనం పోటీప డగలమా..? అని చాలామంది నిరాశకు లోనవుతుంటారు. అయితే అంకితభావం, చిత్తశుద్ధి, తనతో తాను నిజాయితీగా ఉంటూ ప్రిప రేషన్ కొనసాగించే విద్యార్థులు కొద్ది మందే ఉంటారు. వీరితోనే మీకు పోటీ. ప్రిలిమ్స్ కేవలం అర్హత పరీక్ష అయినప్పటికీ ఇందులో మీరు సాధించే విజయం మీలో కలిగించే మనోధైర్యం చాలా గొప్పది. చాలా మంది విద్యార్థుల్లో 'ఏ ఆప్షనల్ ఎంచుకుంటే సులువుగా గట్టెక్కుతాం' అనే సందేహం ఉంటుంది.

### ఆప్షనల్ ఎంపిక ఇలా..

ఆప్షనల్ ఎంపిక అభ్యర్థి అభిరుచి, అందుబాటులో ఉన్న సమా చారం, విషయ పరిజ్ఞానం ఆధారంగా జరగాలి. అంతేకాని డిగ్రీ స్థాయిలో తాను చదివిన అంశమనో, మిత్రులు చెప్పారనో తీసు కోకూడదు. ఎందుకంటే ఆప్షనల్ ఎంపిక జీవిత భాగస్వామి లాంటిది. ప్రిలిమ్స్, మెయిన్స్కు ఒకే ఆప్షనల్ ఎంచుకుంటే అభ్యర్థి ప్రిపరేషన్ సులువవు తుంది. కొంతమంది తాము ఎంచుకున్న ఆప్షనల్లో విజయం సాధిం చకుంటే వెంటనే మరో ఆప్ష నల్ తీసుకుంటారు. అకడమిక్ పరీక్షల్లో అత్యున్నత ప్రతిభ ప్రద ర్శించిన విద్యార్థులు సైతం సరైన ఆప్షనల్ ఎంచుకోక అపజయం పొందిన ఉదాహరణలెన్నో. సూక్ష్మంగా చెప్పా లంటే ఎంచుకున్న సబ్జెక్టులో Aptitude, Attitude, Ability అవసరం. ఒకసారి ఆప్షనల్ ఎంచుకున్న తర్వాత దాంతో రెండు మూడు సంవత్సరాలు ప్రయాణం చేయాల్సి రావచ్చు. సబ్జెక్టును ప్రేమిస్తేనే విసుగు, అలుపు లేకుండా విశ్లేషణాత్మకంగా చదవగలం. దీంతో ఏ ప్రశ్న అడిగినా రాయగలిగే సమర్థత, సన్నద్ధత విద్యార్థికి వస్తుంది. ప్రిలిమినరీలో అడిగే ప్రశ్నలు డిగ్రీ కంటే కొంత ఎక్కువ స్థాయిలో ఉంటాయి. గత ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే... సబ్జెక్ట్పై మీకు అవగాహన ఏమేరకు ఉంది? ఎలాంటిప్రశ్నలు వస్తాయి? ప్రిపరేషన్ ఎలా ఉండాలి? తదితర అంశాలు తెలుస్తాయి.

### పఠనం... మననం...

ప్రిలిమ్స్కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు చేసే మొట్టమొదటి తప్పిదం ప్రతి విషయంపైనా మార్కెట్లో అందుబాటులో ఉండే సమాచారా న్నంతా సేకరించడం. యూపీఎస్సీ అభ్యర్థి నుంచి ఏమి ఆశిస్తుందనే విషయంపై స్పష్టమైన అవగాహన లేకుండా సమాచారాన్ని సేకరిం చడం వల్ల ప్రయోజనం లేదు. ఎందుకంటే సేకరించిన సమాచారాన్ని పూర్తిగా చదవలేక, చదివిన దానిని ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోలేక, చదవని అంశాలపై అనవసరపు కంగారుతో సతమతమవుతారు. బాల్యం నుంచి మన విద్యాభ్యాసాన్ని ఒకసారి అవలోకనం చేసుకుం టే.. ఏ విషయా న్నైనా మనం గుర్తుంచుకుని, అర్థం చేసుకుని, స్పష్టం గా వ్యక్తీక రించాలంటే పఠనం, మననం ద్వారానే సాధ్యం. చిన్న వయసు నుంచి

అనేకమార్లు విషయాన్ని వల్లె వేయటం వల్ల మెదడు కండరాలు దానికి అలవాటుపడి జ్ఞాపకశక్తి పెంపొందుతూ వస్తుంది. చిన్నప్పటి నుంచి విషయాన్ని నేర్చుకునేటప్పుడు, పరీక్షా సమయాల్లో వచ్చే సందేహాలను, చేసిన తప్పులను మనం చాలాకాలం గుర్తుంచు కొని వాటిని పునరావృతం చేయం. అంతేకాక చదివే విషయాన్ని కూడా ఒకే పుస్తకం నుంచి పదేపదే చదువుతూ, ఆ పుస్తకంలోని సమాచారం, భాష, విశ్లేషణ లాంటి విషయాల పట్ల మక్కువ పెంచుకుం టాం. ప్రిలిమినరీ ప్రిపరేషన్‌లో కూడా ఈ అలవాటు చక్కగా పనిచేస్తుంది.

## పుస్తకాలు కొన్నే...

ఏ పుస్తకాలు చదవాలి అనే అంశాన్ని మిత్రులు, సీనియర్లు, అధ్యాపకు లతో చర్చించి ఒక అవగాహనకు రావాలి. Friends and books must be few and good. అలా మంచి పుస్తకా లను కొన్నిం టిని ఎంపిక చేసుకొని, పఠనం, మననం చేయటం వల్ల విషయ పరి జ్ఞానం (ప్రిలిమినరీ కోసం) పెరగడంతో పాటు భావ ప్రకటనా సామర్థ్యం (మెయిన్స్ పరీక్ష కోసం)తో పాటు అభ్యర్థి ఏ భాషలో పరీక్ష రాయాలనుకుంటాడో ఆ భాషపై కూడా పట్టు పెరుగుతుంది. సరళ మైన భాష, చక్కటి విశ్లేషణ, సమగ్ర మైన విషయ పరిజ్ఞానం ఉన్న పుస్తకాలను ఎంపిక చేసుకోవాలి.

## 5 నెలల ప్రణాళిక:

ప్రిలిమ్స్‌కు ఇంకా ఐదు నెలల సమయం ఉంది. ఈ ఐదు నెలల కాలం లో రోజుకు కనీసం 15 గంటలు ప్రణాళికాబద్ధంగా సాధన చేస్తే ఆప్ష నల్, జనరల్ స్టడీస్‌లపై మంచి పట్టు సాధించవచ్చు. ఆప్షనల్ సబ్జెక్ట్‌కు 300 మార్కులు ఉండటం వల్ల దానికోసం అధిక సమయాన్ని కేటా యించాలి. ఆప్షనల్‌లో (120 ప్రశ్నలు) కనీసం 85 నుంచి 90 ప్రశ్నల కు సరైన సమాధానాలు గుర్తిస్తే ప్రిలిమ్స్‌లో అర్హత సాధించవచ్చు. ప్రిలిమినరీలో ఎంచుకున్న ఆప్షనల్ సబ్జెక్ట్‌నే మెయిన్స్‌లో ఎంచుకుంటే అభ్యర్థి ప్రిపరేషన్ రెండింటికీ ఉపయోగపడేలా సాగాలి. సబ్జెక్ట్‌లోని ఒక్కో కాన్సెప్ట్ పై సంపూర్ణ విషయ పరిజ్ఞానం ఒక్కరోజులో సాధ్య మయ్యే పని కాదు. ఆ సబ్జెక్ట్‌కు సంబంధించి సిలబస్‌లోని ఏ అంశం పై అయినా, ఆ విషయంపై ఏ మాత్రం పరిజ్ఞానం లేని ఏ వ్యక్తికి అయినా అర్థమయ్యేలా చెప్పగలగాలి. అప్పుడే మనం నేర్చుకున్న అంశం పై మనకు సాధికారత ఏర్పడటమే కాకుండా... భావ ప్రకటనా సామర్థ్యం పెరుగుతుంది. వేరెవరికైనా బోధించే సౌకర్యం అందు బాటులో లేకపోతే, మనకు మనమే బోధించుకోవాలి.

ఆప్షనల్ సబ్జెక్టుల్లో వివిధ అంశాలపై ప్రిపేర్ అయ్యేటప్పుడు ఎంపి క చేసుకున్న కొన్ని మంచి పుస్తకాల్లోని ముఖ్య కాన్సెప్ట్‌లను ఒకటికి 10 సార్లు చదివితే ఆ విషయంపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుంది. దొరికిన ప్రతి పుస్తకం చదవడం వల్ల సమయం వృథా కావడంతో పాటు స్పష్టత కొరవడుతుంది. రోజూ ప్రిపరే షన్‌కు కేటాయించే సమ యంలో 60% ఆప్షనల్ సబ్జెక్టుకు, 40% జనరల్ స్టడీస్‌కు కేటాయిస్తే ప్రిపరేషన్‌లో సమతుల్యత ఏర్పడి ఫలితం ఉంటుంది. ప్రతి కాన్సెప్ట్ లేదా సిలబస్‌లో

ప్రతి అధ్యాయాన్ని చదివిన తర్వాత ఆ అధ్యాయం నుంచి గత ప్రశ్నాప త్రాల్లో వచ్చిన ప్రశ్నలను సాధన చేయాలి. మళ్లీ ఆ అధ్యాయాన్ని తిరిగి చదివేటప్పుడు ఆ ప్రశ్నల దృష్టి కోణంలో చద వితే పాత వాక్యాల్లోనే కొత్త అర్థాలు స్ఫురించటం, మొదట్లో పరిశీ లించని అంశాలెన్నో మన దృష్టికి వస్తాయి. ఇలా పఠనం, మననం ఏక కాలంలో సాగితే అడిగిన ప్రశ్నకు వేగంగా స్పందించి సమాధానం రాయగలిగే నైపుణ్యం పెరుగుతుంది. ఆప్షనల్ సబ్జెక్టు సిలబస్ పూర్తి అయిన తర్వాత మోడల్ ప్రశ్నాపత్రాలను వీలైన న్ని ఆన్సర్ చేయాలి. దీంతో ఎక్కడ తప్పులు చేస్తున్నామో తెలియడమే కాకుండా నిర్దేశిత సమయంలో మనం ప్రశ్నపత్రాన్ని పూర్తి చేస్తున్నామో లేదో తెలుస్తుం ది. ఆప్షనల్ సబ్జెక్టు, జనరల్ స్టడీస్‌కు సంబంధించి మోడల్ పరీక్షలు రాసే సమ యాన్ని యూపీఎస్సీ నిర్ధారిత సమయంలో రాయటం అలవాటు చేసుకుంటే అది ఒక నిరంతర ప్రక్రియగా మారి అసలు పరీక్ష రోజున శరీరం, మనసు, మెదడు శిక్షణ పొందిన సైనికుల్లా పని చేయడానికి అలవాటు పడతాయి.

## జనరల్ స్టడీస్ జనరల్‌గా....

ఈ విభాగంలో మంచి మార్కులు పొందాలంటే సూచించిన పుస్తకా లను క్షుణ్ణంగా కనీసం 4సార్లు చదివేలా ప్రణాళిక వేసుకోవాలి. మనం చదవగలిగే సమాచారం ఎంత? గంటకు మనం చదివే వేగం ఎంత? (కనీసస్థాయి 12-15 పేజీలు) లభించిన సమయంలో విషయాన్ని 4 సార్లు రివిజన్ చేయటానికి మన విషయ సేకరణ కూర్పు, ఎంత పకడ్బందీగా ఉండాలి? లాంటి విషయాలపై స్పష్టమైన అవగాహన అభ్యర్థికి అవసరం. ప్రణాళిక అంత సూక్ష్మ స్థాయిలో సరిగ్గా అమలు చేయగలిగితేనే స్థూల స్థాయిలో ఆశించిన ఫలితం వస్తుంది.

## వార్తాపత్రికలతో జాగ్రత్త!

కొంతమంది వార్తా పత్రికలను గంటల కొద్దీ చదువుతుంటారు. దీని వల్ల సమయం వృథా తప్ప ఆశించిన ప్రయోజనం ఉండదు. ప్రతి రోజూ నిర్దేశిత సమయంలో(1 నుంచి 2 గంటలు గరిష్టం గా) మొదటి పేజి నుంచి చివరి పేజి వరకూ వేగంగా డేగ కళ్లతో పరిశీలిస్తూ, అతివేగంగా చదవటం అలవాటు చేసుకోవాలి. వార్తా పత్రికలో మసాలా వార్తలు అనేకం ఉంటాయి. ఉన్న వార్తల్లో మన పరీక్షకు అవసరమైనది ఏది అనే వివేకాన్ని అభ్యర్థి ప్రదర్శించి ఆ వార్తలో కూడా మన పరీక్షకు ఉపయోగపడే అంశాన్ని మాత్రమే గ్రహించే నేర్పరితనాన్ని అలవర్చుకోవాలి. అంటే నీటి నుంచి పాలను వేరు చేసే హంస స్వభావంతో వార్తాపత్రికను చదవాలి.

ఉపయోగపడే ఏ అంశం చదివేటప్పుడయినా, ఆ విషయా నికి సంబంధించిన కొన్ని ప్రశ్నలను మనసులో ఉంచుకొని, ఆ ప్రశ్నా పూరిత మనసుతో ఆ వార్తను చదివితే, మన ప్రశ్నలకు సమాధానం లభించటమే కాకుండా వార్తను కూడా వేగంగా చదవగలుగుతాం. లేని పక్షంలో పాలకు, నీటికీ తేడా తెలియ కుండా పాలనుకొని నీటిని తాగి చివరకు బలం రాలేదని ఎవరిని నిందించినా ప్రయోజనం

ఉండదు. గత ఏడాది నుంచి నెగిటివ్ మార్కులు ఉన్న కారణంగా, అభ్యర్థికి పూర్తిగా తెలిసిన ప్రశ్నలు మాత్రమే ఆన్సర్ చేయాలి. ఆప్షనల్‌లో లాగానే జనరల్ స్టడీస్‌లో కనీసం 85 నుంచి 90 సరైన సమాధానాలు గుర్తించగలిగితే అభ్యర్థి ప్రిలిమ్స్ సులువుగా గట్టెక్కినట్టే.

**చివరిగా ఒక చిన్న మాట...**

''ఏదైనా పనిని ప్రేమిస్తేనే, ఆనందిస్తేనే చేయి. లేకపోతే ఆ పనిని తలపెట్టకు'' అని గాంధీజీ తన భార్యతో ఒక సందర్భంలో అంటారు. మారథాన్ పరుగుపందెంలాంటి ఈ పరీక్షలో విజయం సాధించాలం టే సహనం, సంయమనం, అంకిత భావం, ప్రణాళికాబద్ధమైన కృషి, అన్నింటికీ మించి, చేసే పనిలో ఆనం దాన్ని వెతుక్కోవటం ఎంతో అవసరం. అలా పనిచేస్తేనే ఏదో ఒక రోజు విజయాన్ని అందుకోగలు గుతారు. అలా కాకుండా పరీక్షని ఒక సమస్యలా, ప్రిపరేషన్‌ను ఒక శిక్షలా, తల్లిదండ్రుల ఒత్తిడి వల్లో లేదా మరెవరో ప్రిపేర్ అవుతున్నా రనో, తాము కూడా ప్రిపేరేషన్ మొదలు పెట్టి 5 సంవత్సరాలు ప్రిపేర్ అయినా ఒక్కసారి కూడా ప్రిలిమినరీ పరీక్షదాటని వారు ఎంతో మంది. అలా కాకుండా– Work is Love made visible అనే Kahlil Gibran మాటలను.. ప్రిపేర్ అయ్యే ప్రతి వారూ నెమరు వేసుకుంటే ఎంతో బాగుంటుంది.

**పరీక్ష తేదీ** : మే 17, 2009
**అర్హత** : ఏదైనా డిగ్రీ
**వయోపరిమితి** : ఆగస్ట్ 1, 2009 నాటికి 21 సంవత్స రాలకు తక్కువ కాకుండా, 30 సంవత్సరాలకు మించకుండా ఉండాలి. వెనుకబడిన వర్గాలు, వికలాంగులకు మూడేళ్లు; ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
**ప్రయత్నాలు** : జనరల్ కేటగిరీ అభ్యర్థులు 4 సార్లు; వెనుకబడిన వర్గాలు, వికలాంగులు 7 సార్లు; ఎస్సీ, ఎస్టీలైతే ఎన్నిసార్లైనా పరీక్షను రాయొచ్చు. (గరిష్ట వయోపరిమితికి లోబడి)
**మొత్తం ఖాళీలు** : 580
**దరఖాస్తులు చేరడానికి ఆఖరు తేదీ** : జనవరి 5, 2009

**ఇదీ పరీక్ష స్వరూపం...**

ప్రిలిమ్స్: జనరల్ స్టడీస్ – 150 మార్కులు (150 ప్రశ్నలు)
ఆప్షనల్: 300 మార్కులు (120 ప్రశ్నలు, ప్రతి ప్రశ్నకు రెండున్నర మార్కులు)
సమయం: రెండు గంటలు
పరీక్షా విధానం: మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు
ప్రిలిమ్స్‌లో నెగిటివ్ మార్కింగ్ ఉంది. సరిగా గుర్తించని ప్రతిప్రశ్నకు మూడోవంతు మార్కులు

తగ్గిస్తారు. అంటే మూడు ప్రశ్నలు తప్పుగా గుర్తిస్తే 1 మార్కు పోతుంది.

## మెయిన్స్ పరీక్షలో...

జనరల్ స్టడీస్: రెండు పేపర్లు (మార్కులు 600. ఒక్కోపేపర్‌కు 300 మార్కులు)

ఆప్షనల్స్: నాలుగు పేపర్లు (మార్కులు 1200)

జనరల్ ఎస్సే: 200 మార్కులు

ఇంగ్లీష్ పేపర్: కేవలం అర్హత పరీక్ష

పరీక్షా విధానం: వ్యాసరూపం

ఇంటర్వ్యూ: 300 మార్కులు

## చదవాల్సిన పుస్తకాలు

## (జనరల్ స్టడీస్)

భారతదేశ చరిత్ర, జాగ్రఫీ: ఎన్.సి.ఈ.ఆర్.టి. 11, 12 తరగతుల పుస్తకాలు

**POLITY:** An Introduction to Indian Constitution

*- Subash Kashyap*

**ECONOMY:** *I.C Dhingra*

**Science & Technology:** Manorama , India Year Book

**General Science:** NCERT

8, 9, 10 తరగతుల పుస్తకాలు.

**Current Affairs:**

The Hindu, Frontline, Yojana

దీంతోపాటు రేడియోలో ప్రతిరోజు వచ్చే ఇంగ్లీష్ వార్తలు, స్పాట్‌లైట్ వింటూ ఉండాలి.

SAKSHI